డైనమిక్ జనంవాయిస్ తెలుగు దినపత్రిక

# జే.రవీందర్ అంతిమయాత్రలో దప్పు కొట్టిన మాజీ ఎమ్మెల్యేలు



**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 10:**
బీఆర్ఎస్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జే. రవీందర్ అంతిమయాత్రలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నల్లాల ఓదెలు పాల్గొన్నారు. రవీందర్ భౌతికకాయానికి నివాళు లర్పించిన వారు, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో స్వయంగా డప్పు కొడుతూ పాల్గొని రవీందర్‌కు తుది వీడ్కోలు పలికారు. మాజీ ఎమ్మెల్యేలు డప్పు కొడుతూ అంతిమయాత్రలో పాల్గొన్న దృశ్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రవీందర్‌కు నల్లాల ఓదెలుతో, బాల్క సుమన్‌తో ఉన్న రాజకీయ అనుబంధం నేపథ్యంలో వారి హాజరు చర్చనీయాంశమైంది.

## ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతాం



**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 10:**
చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువతో ఆనాటి దేశ్‌ముఖులు, రజాకార్లలో భయం పుట్టించారని రజక వృత్తిదారుల సంఘం నాయకులు అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మందమర్రి పాత బస్టాండ్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలతో రజకుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడతామని తెలిపారు. మందమర్రిలో నిలిచిపోయిన మోడ్రన్ ధోబీఘాట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రజకులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో రాంచందర్, పాయిరాల రాములు, గుడికందుల రమేష్, హన్మంతు చందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతానికి సమష్టి కృషి.

### పరకాల డివిజన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కమిటీ ఎన్నిక

**జనం వాయిస్,పరకాల,సెప్టెంబరు 10:**
జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశమూర్తి అన్నారు. పరకాల పట్టణంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పరకాల డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పరకాల డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కత్తి రాజు, కార్యదర్శిగా చొల్లేటి సురేందర్, కోశాధికారిగా అంకేశ్వరపు ఐలయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దార్నా వేణు, చొక్కారావు, చిరంజీవి, దూలం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా కొమ్ముల సతీష్ కుమార్, శ్రీనివాస్, రమేష్, నయీం పాషాలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా బత్తుల కార్తీక్, రాజేందర్, రమేష్, శ్రీకాంత్, శ్రీనాథ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉటుకూరు సాయిరాం, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు గాడపల్లి మధు, తోట సుధాకర్, పొడిశెట్టి విష్ణువర్ధన్, వల్లాల రమణ, బోళ్ల అమర్, మెండు రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి గను సంతోష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగు శ్రీధర్,భోజ శ్రీనివాస్‌రెడ్డి, రేపాల నరసింహారావు, నేరెళ్ల పరశురాం, అల్లే రామారావు, వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.



## ఎమ్మెల్యే యశశ్విని రెడ్డిని కలిసిన దావేర అనిల్ కుమార్..



**సెప్టెంబర్ 11 జనం వాయిస్ పాలకుర్తి**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యాసశ్విని రెడ్డిని హైదరాబాద్ లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన దేవురుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దవేరా అనిల్ కుమార్., మండల నాయకుడు మొటికె చంద్రశేఖర్. ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అసెంబ్లీ సమావేశాలు వున్నందున దేవరప్పుల మండల వివిధ గ్రామాల సమస్యలను తెలియపర్చడానికి ఎమ్మెల్యేని కలిసి సమస్యలను తెలియజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు,గ్రామ సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### పాలకుర్తిలో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘనంగా నివాళి

**సెప్టెంబర్ 11 జనం వాయిస్ పాలకుర్తి**
పాలకుర్తి మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు నవీన్ మాట్లాడుతు పేదలు, రైతులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అన్యాయాన్ని ఎదిరించి, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో ప్రత్యేకమైనదని నాయకులు గుర్తుచేశారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, పేదలు మరియు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాంధీ నాయక్ జిల్లా నాయకులు మహేందర్ నాయక్, మండల నాయకులు వీరమనేని సోమేశ్వర్ రావు, మాచర్ల ఎల్లయ్య, అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాము శ్రీను,కడుదుల కరుణాకర్ రెడ్డి, కారుపోతుల వేణు గౌడ్, పోశాల పవన్ గౌడ్, అంజయ్య, వెంకటయ్య గౌడ్,కత్తి సైదులు గౌడ్, కోలా నారాయణ గౌడ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యేపై పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు..

**సెప్టెంబర్ 11 జనం వాయిస్ పాలకుర్తి:**
పాలకుర్తిం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అభ్యంతరకర వ్యాఖ్యలను పోలీసులు సుమోటోగా స్వీకరించి, సంబంధిత ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. రాజకీయ



విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, వ్యక్తిగతంగా కించపరిచేలా అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని సూచించారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై పోలీసులు సమగ్రంగా పరిశీలించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు,జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, మండల నాయకులు వీరమనేని సోమేశ్వర్ రావు, ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి, పాము శ్రీను, బ్యాంకు వైస్ చైర్మన్ కారుపోతుల వేణు గౌడ్, అంజయ్య, వెంకటయ్య, గౌడ్ కత్తి సైదులు, గౌడకోలా నారాయణ గౌడ్,కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన విరవనిత ఐలమ్మ

### భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం సిపిఎం




**సెప్టెంబర్ 10 జనం వాయిస్ పాలకుర్తి:**
దొరల దౌర్జన్యాలకు వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా పేద రైతులు భూమి కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ 41 వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి ఐలమ్మ చేసిన ధైర్య సాహసాలు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు, నిజాం రజాకార్లు దేశముకులకు ఎదురు నిలిచి ఎర్రజెండా నాయకత్వం తెలంగాణ రైతంగ పోరాటానికి నిప్పురవ్వల మారిందని గుర్తు చేశారు, గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసి రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో 4 వేల ఎకరాలు భూమి పేదలకు పంచిన ఘనత ఎర్రజెండాకే దక్కిందన్నారు, నేటి సమాజంలో భూమి ఉపాధి విద్య వైద్యం కనీస వేతనాలు కార్మిక హక్కులు మహిళలపై హింస సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు, నాటి తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో భూస్వామ్య దోపిడీకి ఎదురు నిలిచి పేదలు రైతులు కార్మికుల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఐలమ్మ పోరాట వారసత్వాన్ని కేవలం జయంతి వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజల నిత్యజీవిత సమస్యలపై పోరాటాలుగా మార్చడమే ఆమెకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, సీనియర్ నాయకులు సోమా అశోక్ బాబు, వివిధ గ్రామాల నాయకులు బాణాల వెంకన్న, కాకర్ల చిన్న సోమయ్య, భాష వైన కుమార్, కే సతీష్, చిట్యాల సంధ్యారాణి, చిట్యాల భారతమ్మ, సిఐటియు నాయకులు పెండ్లి భాస్కర్, ఏనుగతల వెంకన్న, తోటరాజు, సమ్మన్న, కే అశోక్, పెద్దాపురం, దామోదర్, ఫరీదు, ఏ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా ప్రారంభమైన సింగరేణి అంతర్ విభాగీయ క్రీడా పోటీలు



**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 10:**
సింగరేణి మందమర్రి ఏరియా 62వ వార్షిక అంతర్ విభాగీయ క్రీడా పోటీలు గురువారం సింగరేణి హైస్కూల్ మైదానంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో రాణించాలని సూచించారు. తొలిరోజు జరిగిన ఫుట్‌బాల్‌లో కేకే-5 జట్టు విజేతగా, కాసిపేట-2 రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమంలో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముస్లింల సమస్యలపై మున్సిపల్ నిర్లక్ష్యం: ఎంఐఎం ఆగ్రహం



**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 10:**
ముస్లిం సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంఐఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాదీమ్ కబ్రస్తాన్‌లో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు విపరీతంగా పెరిగి అపరిశుభ్రత నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో కబ్రస్తాన్‌కు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పారిశుధ్య సిబ్బందితో ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టి, క్రమం తప్పకుండా నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ముస్లిం సంస్థలు, ప్రార్థనా స్థలాలు, కబ్రస్తాన్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఎంఐఎం నాయకులు హెచ్చరించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

### బీసీ కుల సంఘాలు సమిష్టిగా ముందుకు రావాలి: నరెడ్ల శ్రీనివాస్

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 10:**
వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బీసీల హక్కులు, సామాజిక న్యాయం సాధనకు అన్ని బీసీ కుల సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీ సమాజ్ మంచిర్యాల జిల్లా కమిటీ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ఐబీ--మున్సిపల్ కార్యాలయ రోడ్డు చౌరస్తాలో సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సామాజిక అన్యాయం, దోపిడీ, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి



ఐలమ్మ ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని చాటారని అన్నారు. ఆమె చూపిన తెగువ, ఆత్మవిశ్వాసం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం బీసీ సమాజం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుల సంఘం తన పరిధిలో ప్రజలను చైతన్యపరిచి, బీసీల సమస్యలు, హక్కులు, డిమాండ్లపై సమిష్టిగా ఉద్యమించాలని కోరారు. బీసీ సంఘాలు, హక్కుల కోసం పనిచేస్తున్న సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఉద్యమానికి మరింత బలం చేకూరుతుందని అన్నారు. మహనీయుల జయంతులు, వర్ధంతులను కేవలం నివాళి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా వారి ఆశయాలను ఆచరణలో పెట్టే చైతన్య కార్యక్రమాలుగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి బియ్యాల సత్తయ్య, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి, మంచిర్యాల పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇనవంక నాగలక్ష్మి, ఎండి హుస్సేన్, ఎండి లతీఫ్, తాటిపాముల సమ్మయ్య, ఎనగందుల వెంకటేష్, పల్లపు శ్రీనివాస్, ముదిపల్లి రమేష్ పాల్గొన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు సంగెపు ఎల్లయ్య, పసుపునూటి కుమార్, కంచర్ల కొమురయ్య, ఒరుగంటి ఎల్లయ్య, గంగిపెల్లి ఎల్లయ్య, తాడూరి శంకర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా గడిమైసమ్మ వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మిరాజునాయక్.

**జనం వాయిస్, కురవి:**
పూజాకార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ప్రముఖులు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి రాజేష్ వేద, పంచాయతీ సిబ్బంది,





